




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 26 జూన్ 2025

# జూలై 30 వరకు ఎస్సీ ఎస్టీ కేసులు, భూముల సమస్యలు పరిష్కరించాలి

## : బక్కి వెంకటయ్య, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

- ఎస్సీ ఎస్టీ కమిషన్ కుల సంఘాల నాయకులు, అధికారులతోసమీక్ష.
- జిల్లాలో ప్రతి నెల అన్ని మండలాలలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలి.
- ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా చూడాలి.
- అంబేద్కర్ ఓవర్సీస్ స్కీం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలి.





మిగతా 8లో

# ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేయాలి

- నందిగామలో ఇందిరమ్మ ఇండ్లు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మిగతా 4లో

# భూభారతి దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## :జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....భూ భారతి రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, ఆర్ డి ఓ లను,మండల తహసీల్దార్ లను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, మండల తహసీల్దార్ లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ..భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులు వేగవంతంగా ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు భూభారతి





దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్, డేటా కరెక్షన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనేపరిష్కరించాలని,దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణజరపాలన్నారు.అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించిపరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, రెవిన్యూ డివిజనల్ అధికారులు రవీందర్ రెడ్డి ,అశోకచక్రవర్తి ,పాండు, రామ్ రెడ్డి, మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగ బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు



మిగతా 8లో

సూర్య
www.suryaa.com



# కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్ లోకి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు అయిన పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు గారి సమక్షంలో బుధవారం నాడు బిఆర్ఎస్ లో చేరారు. ప్రశాంత్ పాటిల్ కు ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా సీనియిర్ నాయకుడు జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ తో పాటు పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు మాజీ ఎం పి టి సి లు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైంది. మళ్లీ కెసిఆర్ రావాలి కావాలి అంటున్నారు

మళ్లి పదేండ్ల దాకా కాంగ్రెస్ పార్టీ విత్తనం కూడా పుట్టకుంట చేసిండు రేవంత్ రెడ్డి. అబద్ధాల్లో సీఎం రేవంత్ రెడ్డికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నాడు కాంగ్రెస్ 18 నెలల్లో చేసింది ఏమీ లేదు కేసీఆర్ కిట్టు బందు, బతుకమ్మ చీరలు బందు, గ్రామపంచాయతీలో టాక్టర్లకు డిజిల్కు డబ్బులు లేక బందు పెట్టిర్రు. మాటలు ఎక్కువ చేతలు తక్కువ. పోయిన వానకాలం రైతుబంధు ఎగ్గొట్టిండు, పోయిన యాసంగి రైతుబంధు ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలి రేవంత్ రెడ్డి. 15000 రైతుబంధు ఇస్తానని 12,000 ఇచ్చినందుకు రైతులకు తక్షణమే క్షమాపణ చెప్పాలి

రైతుబంధు సృష్టికర్త కేసీఆర్. దేశానికి రైతుబంధును పరిచయం చేసింది కేసీఆర్. 11 సార్లకు మొత్తం 80 వేల కోట్ల రూపాయలు రైతుబంధు కింద రైతులకు అందించారు కేసీఆర్. 12 వేల రూపాయలు ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది. పోయిన వానకాలం, యాసంగి రైతుబంధు వేయకుండా. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదాం అంటున్నాడు ఎక్కడికి రమ్మంటావో చెప్పు నేను సిద్ధం కాంగ్రెస్ ఓట్లకు రైతుబంధు ఇస్తే, నాట్లకు నాట్లకు మధ్యలో రైతుబంధు వేసింది కేసీఆర్. కేసీఆర్ రైతుబంధు ప్రారంభించిన నాడు ఓట్లు ఉండేనా. కేసీఆర్ గెలిచిన తర్వాత రైతులకు ఏం చేస్తే బాగుంటుందని ఆలోచించి రైతుబంధు పథకం తెచ్చారు గాని ఓట్ల కోసం చేయలేదు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇస్తానని చెప్పి ఎగబెట్టింది నువ్వు. కేసీఆర్ 2018లో గెలిచిన తర్వాత లక్ష రూపాయలు కళ్యాణ లక్ష్మి ఇచ్చాడు. మహేష్ కుమార్ గౌడ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు.మాకు తేడా కేసీఆర్ కిట్టు లేదు, సూది లేదు, మందు లేదు. కాలేజీలో విద్యార్థులకు 20 నెలల నుండి ఫీజు రీయింబర్స్ మెంటు లేదు. మీ చిల్లర ఉపన్యాసాలు ప్రజలు నమ్మరు లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదు ఓడిపోతామని భయంతోనే కదా మహేష్ కుమార్ గౌడ్. బనకచర్ల గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడి నైతిక హక్కు లేదు. కాంగ్రెస్



పార్టీ 18 నెలల పాలనలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేశారా ఒక్కెకరాకు నీళ్లు ఇచ్చారా?– కేసీఆర్ ఎన్నో ప్రాజెక్టులు పూర్తి చేశారు. ఎన్నో పెండింగ్ ప్రాజెక్ట్ లను నిర్మించారు. రైతులకు అండగా నిలిచిన పార్టీ, రైతుల పార్టీ, బీఆర్ఎస్ పార్టీ. అన్ని పంటలకు బోనస్ అన్నావ్ ఎగ్గొట్టావ్ రుణమాఫీ ఏ ఊర్లో పూర్తిగా జరిగిందో చెప్పు. 50% రుణమాఫీ కూడా పూర్తి చేయలేదు. కేసీఆర్ ఉన్నప్పుడు ఏ రోజు ఎరువుల కొరత రాలేదు. ఇప్పుడు మీ పాలనలో జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి దొరకని పరిస్థితి చేశారు.కనీసం రైతులకు విత్తనాలు సరఫరా చేయడం చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఏ టీవీలో కూర్చుందామో చెప్పు. ఎక్కడ మాట్లాడుతామో చెప్పు. నేను సిద్ధం. నువ్వు వస్తావా పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్. అసెంబ్లీ పెట్ట చేతగాక పారిపోతున్నారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తుందని భయంతో పారిపోతున్నారు.40 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించండి దమ్ముంటే. మీకు మా బీఆర్ఎస్ కార్యకర్త సరిపోతాడు సమాధానం చెప్పడానికి. కచ్చితంగా మళ్ళీ ఎన్నికల్లో గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమే – రేవంత్ రెడ్డి పూర్తి అయిదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. 20 ఏళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ రాదు కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటా. మళ్లీ సర్పంచ్, మండల, జిల్లా పరిషత్తులు గెలవాలి.అందరం కలసి ఐక్యత తో ముందుకు పోదాం అని పిలుపునిచ్చారు

# ఏపీ ట్రిపుల్ ఐటీ (ఆర్జియుకేటీ)కి ఎంపికైన వివేకానంద విద్యార్థులు





రామాయంపేట మేజర్ న్యూస్ : ఇటీవల మొదలైన ఏపీ ట్రిపుల్ ఐటీ (ఆర్జియుకేటీ) విద్యార్థుల ఎంపిక ప్రక్రియలో రామాయంపేటకు చెందిన వివేకానంద విద్యాలయం విద్యార్థినులు ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన ఎ.ప్రణతి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఎంపిక కాగా, ఎ.అక్షర శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ కి ఎంపికైంది. ప్రతిభ చాటిన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.రామ్ కుమార్ అభినందించారు.

# అవగాహన లేకుండా మాట్లాడడం రాజిరెడ్డికి తగదు

## – ఏ హెూదాతో రాజిరెడ్డి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేస్తున్నాడు

## – హరీష్ రావు , సునీత రెడ్డి లను విమర్శించే స్థాయి రాజిరెడ్డికి లేదు






నర్సాపూర్ మేజర్ న్యూస్ : నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఆవుల రాజిరెడ్డి రాజకీయం పట్ల అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగచంద్రశేఖర్ , సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షులు జితేందర్ రెడ్డిలు అన్నారు. బుధవారం వారు నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఎవరినైనా విమర్శించే ముద్దు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. రాజిరెడ్డికి రాజకీయ అనుభవం లేదని కనీసం సర్పంచ్ , ఎంపీటీసీ, జడ్పిటిసి పదవి సైతం చేయలేదని అటువంటి వ్యక్తి మాజీ మంత్రి హరీష్ రావును , స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డిని విమర్శించే స్థాయి లేదని అన్నారు. రాజిరెడ్డికి ప్రభుత్వం తరపున మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసే అర్హత లేదని ఏ హెూదలో భూమి పూజలు చేస్తున్నారో చెప్పాలన్నారు. అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ రాజిరెడ్డి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ అధికారిక కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం గౌడ్, రాజేందర్ , పిల్లి ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

# విద్యాభివృద్ధితోనే అసమానతలు దూరం

## : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య – అందోలు గురుకుల పాఠశాల సందర్శన

అందోల్ మేజర్ న్యూస్: విద్యాభివృద్ధితోనే మనలో ఉన్న అసమానతలు దూరమవుతాయని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. బుధవారం జోగిపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించిన అనంతరం అందోలులోని గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రిన్సిపాల్ లింగారెడ్డి వివరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థ పటిష్టవంతంగా తయారైతేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తరగతుల నాలుగు గోడల మద్యనే దాగి ఉంటుందన్న విషయం తెలిసిందేనన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 26 గురుకుల పాఠశాలలను సందర్శించి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి నివేదికను అందజేసామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కమిటీ ద్వారా ఇచ్చిన నివేదక ఆధారంగానే డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలను పెంచి ప్రభుత్వం దాతృత్వాన్ని చాటుకుందన్నారు. కమిటీలో తనతో పాటు మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీదర్‌బాబు, దామోదర రాజనర్సింహలు ఉన్నారన్నారు. బాసరలోని ట్రిపుల్ ఐటీలో వీసీ, ఫ్యాకల్టీ, విద్యార్థుల మద్య ఉన్న గ్యాప్‌ను సరి చేసేందుకు తగు చర్యలు తీసుకున్నామని, అక్కడి ఏఎస్‌పికి ట్రిపుల్ ఐటీని




దత్తత తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. తెలంగాణలో ఆకలి అయినా భరిస్తారు కానీ, ఆత్మగౌరవాన్ని దెబ్బతింటే భరించలేరన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి అట్రాసిటీ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుసరం నీలాదేవి, రాంబాబు నాయక్, కొనకంటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్, ప్రిన్సిపాల్, లింగారెడ్డి, ఆర్డీఓ పాండు, డిప్యూటీ తహసీల్దారు మధుకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను బుధవారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస్ రావు,సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ వచ్చిన ఫిర్యాదారుల యొక్క సమస్యలను అడిగి,ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలని గస్తీ మరియు రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించి ఎలాంటి దొంగతనాలు,అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్, స్థానిక ఎస్ఐ రాజేష్, ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ కాంతారావు,ప్రసాద్,సునీత, రైటర్ రాజు,సిబ్బందిఆమని, దయానంద్,హరీష్ ఉన్నారు.



# పూర్వ ప్రాథమిక విద్య బాలమేల సదస్సుతో

## గర్ పల్లి లో బాలమేల సదస్సు : ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు , సిడిపిఓ చంద్రకళ



కొండాపూర్ మేజర్ న్యూస్ : ప్రతిరోజూ అంగన్వాడి పిల్లలకు అందించే పూర్వ ప్రాథమిక విద్యా ఆట పాటలతో స్వేచ పూరిత వాతావరణంలో పిల్లలకు ఏ విధంగా ఉంటుందో చక్కని ప్రదర్శన ద్వారా తీయచేశారు. ఏ కృతం ద్వారా ఎటువంటి అభివృద్ధి పిల్లలు కనబరుస్తారు అని వారికి తెలియజేయడం జరిగింది తల్లిదండ్రులు చేత ఆటలు ఆడించి , సొంత అనుభవాలకు అవకాశం ఇవ్వడం ద్వారా తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. మరియు T.L.M. ప్రదర్శన చేయడం జరిగింది. కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మెన్. వై ప్రభు. మండల ఎంఇఓ దశరథ్. cdpo చంద్రకళ సూపర్వైజులు



విమల, శైలజ, టీచర్స్ స్వప్న,సుశీల, లలిత, అరుణ. అనసూయ,భ్రమరాంబ, మార్తమ్మ. ప్రమీల. వనిత. మాలతి. అమరావతి. సరోజ. పుతిలి భాయ్ అంగన్వాడి ఆయాలు. లబ్ధిదారులు. చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు. పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా కలర్స్ హై స్కూల్‌లో పుస్తకాల విక్రయం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి, మల్కాపూర్ లో అనుమతుల్లేకుండా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న నేపథ్యంలో కలర్స్ హై స్కూల్‌పై అధికారులు చర్యలు తీసుకున్నారు. పీడీఎస్యూను చెందిన విద్యార్థి నాయకులు ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో, స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ సమాచారంతో స్పందించిన ఎంఈఓ దశరథ్ స్కూల్‌లో తనిఖీలు చేపట్టి, అక్కడ ప్రత్యేక గదిలో పుస్తకాలు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే పై అధికారులు అయిన డీఈఓ ఆదేశాల మేరకు ఆ గదిని సీజ్ చేసి, తుదిగా పూర్తి నివేదికను సమర్పించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, "పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయం జరగడం శ్రేయస్కరం కాదు. ఇటువంటి చర్యలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు.




కలర్స్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులపై అధిక ధరలు విధిస్తూ పుస్తకాలను అమ్మడం, విద్యా శాఖ అనుమతులు లేకుండానే ఈ చర్యలు చేపట్టడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు.

# అంబేడ్కర్ గ్రౌండ్‌లో స్పోర్ట్స్ కలలు... జిల్లాస్థాయిలో ఎంపికలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి అంబేడ్కర్ గ్రౌండ్ నిండా యువ క్రీడాకారుల ఉత్సాహం నిండిపోయింది. కళ్లలో కలలు... కాలాల్లో వేగం... ప్రతి ఒక్కరూ ఒకే లక్ష్యంతో ఆదిలాబాద్ హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం పొందాలని!

జిల్లా క్రీడాధికారి ఖాసీం భేగ్ చేతుల మీదుగా ఈ ఎంపికలు ప్రారంభమయ్యాయి. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "మీ ప్రతిభే మీ భవిష్యత్తుకు బాట వేస్తుంది. నేడు మీ ప్రయత్నం రేపటి విజయం అవుతుంది," అని ఉత్సాహం నింపారు.

రన్నింగ్, లాంగ్ జంప్ వంటి పోటీలు ప్రారంభమైన వెంటనే గ్రౌండ్‌పై పోటీ క్రమంగా వేడెక్కింది. ఒక్కో విద్యార్థి తన గరిష్ట ప్రతిభను ప్రదర్శించేందుకు పోటీపడ్డాడు. ఒంటరిగా వచ్చిన వారైనా, గురువుల వెంట వచ్చిన వారైనా ఒక్కే భావన – సెలెక్షన్ అవ్వాలి.

పోటీలను పీటీఈలు జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, న్యాయంగా నిర్ణయాలు తీసుకున్నారు. చివరికి ప్రతిభ చూపిన విద్యార్థులను రాష్ట్రస్థాయిలో



పాల్గొనేందుకు ఎంపిక చేశారు.

ఈరోజు చిన్నదైనా కొందరి జీవితాల్లో అది పెద్ద మలుపు. ఎవరు సెలెక్ట్ అయ్యారన్నది ఒక విషయం. కానీ ప్రతి ఒక్కరి కృషి, పట్టుదల స్పష్టంగా కనిపించింది. ఇక రాష్ట్రస్థాయి పోటీలు మరొక అడుగు దూరంలోనే ఉన్నాయి.

# తక్కువ డిజిల్ కోడుతున్నారని గోడవ

## తోర్నాల గ్రామ శివారులోని దుర్గా పెట్రోల్ లో ఘటన



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:తక్కువ డిజిల్ ను కొట్టి మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ పలువురు రైతులు ఆందోళన కు దిగిన సంఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల గ్రామ శివారులో ఉన్న దుర్గా ఫిల్లింగ్ స్టేషన్ లో చోటుచేసుకుంది. బుస్సాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు కేదారి కొండల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రోజులాగే వ్యవసాయ పనుల నిమిత్తం తన సొంత ట్రాక్టర్ లో డీజిల్ పోయించుకోవడానికి తోర్నాల గ్రామ శివారులో ఉన్న దుర్గా పెట్రోల్ బంకు కు వెళ్లి అక్కడ 3555 రూపాయల డీజిల్ కొట్టమని చెప్పి, ముందుగా ఫోన్ పే ద్వారా అమౌంట్ చెల్లించినప్పటికి, అతను 350 రూపాయల డీజిల్ పోసి ఆపేసాడని, ఎందుకు ఆపావని అడిగితే, రూ. 3200 మాత్రమే పోసి 350 రూపాయల పెట్రోల్ మోసం చేశాడని, ఇలా ప్రతిరోజు బంకుకు వచ్చిన ఎంతో మంది రైతులను సైతం మోసం చేస్తున్నాడని, గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఎదురయ్యాయని అన్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ పెట్రోల్ బంక్ పై చర్యలు తీసుకోవాలని కోరాడు.




# కుతుబ్షాయిపేట గ్రామస్తులకు సంక్షేమ పథకాలు రావా ?

కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ మల్కాపూర్ మధిర గ్రామం కుతుబ్షాయిపేటలో ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు రావడంలేదని మాజీ వార్డ్ మెంబర్ సతీష్ ముదిరాజ్ తెలిపారు. గ్రామంలోని నిరుపేదలైన ఎస్సీ బీసీలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేవని. కరెంటు బిల్లులు మాఫీ కాలేదని పారిశుధ్యం మురికి కాలువలను సరిగ్గా శుభ్రం చేయలేదని పంచాయతీ కార్యదర్శి విన్నవించిన పట్టించుకోవడంలేదని. ప్రజాప్రతినిధులు అధికారులు తమ గ్రామంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అమల అయ్యేలా చూడాలని కోరారు.

# మెడికల్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి మెడికల్ కళాశాలలో బుధవారం డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ (డీజీ), ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసీం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కళాశాల పరిసరాలు, విద్యార్థులకు అందుతున్న వసతులు, తరగతి గదులు, మెడికల్ ల్యాబ్‌లు, హాస్టల్ గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థుల కోసం ఉన్న వసతుల స్థితిగతులపై అధికారులు వివరాలు అందజేశారు.

ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొనడం గమనార్హం. కళాశాల వ్యవస్థపై సమగ్రంగా సమీక్షించిన డీజీ, అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు ఉన్నత స్థాయి సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం





సంగారెడ్డి మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవం-ఇలో అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీ సాహితీ రాము గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇది కేవలం ఒక్కరోజు కార్యక్రమం కాదని, గత రెండు సంవత్సరాలుగా ప్రతి బుధవారం నాడు అయ్యప్ప స్వామి వారముగా భావించి ఆసుపత్రిలోని రోగులు మరియు వారి బంధువులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి అనేక మంది భక్తులు సహకరించి, తమ సమయాన్ని, సేవలను అంకితం చేస్తున్నారని తెలిపారు.

సామాజిక సేవను పరమోన్నత ధర్మంగా భావించే భావనతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, మరిన్ని ప్రాంతాల్లో కూడా విస్తరించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని గురుస్వామి తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేయాలి

## నందిగామలో ఇందిరమ్మ ఇండ్లు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన వారికి మొదటి బేస్మెంట్ పేమెంటు లక్ష రూపాయలు వారి అకౌంట్లో జమ చేయబడుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సుమారుగా 2005 మంది లబ్ధిదారులు పునాదులు తీసుకోవడం జరిగిందని. మిగతా వారు కూడా ఇండ్ల పనులను ప్రారంభించేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తుందని. మార్చి నెలలో మొదటి విడత ఇండ్లను పూర్తి చేయాలన్నారు. ఈ వర్షాకాలం పెంకుటిల్లలో నివసించే వారిని ఎంపిక చేసి రెండవ విడతలో ఇండ్లు మంజూరయ్యేలా చర్యలు చేపడతామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు త్వరతగతిన ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ ప్రవీణ్,ఆర్ ఐ ప్రీతి,కార్యదర్శులుయాదవ లక్ష్మీ,ఆరిఫ్ హుస్సేన్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి,లింగస్వామి,చందు, కారోబర్ నాగరాజు, బాబుమియా, బాబ్జాన్,వెంకయ్య, తదితరులు ఉన్నారు.



# జిల్లా పరిషత్ హై స్కూల్లో మత్తుపదార్థాలపై విద్యార్థులకు అవగాహన : ఎస్సై రాజేష్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధవారం స్థానిక ఎస్సై రాజేష్, ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి మత్తుపదార్థాలపై విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు దూరం ఉండాలన్నారు. అలాగే సైబర్ నేరాలపై, ఈవ్ టీజింగ్, షీ టీం,నూతన చట్టాలపై అవగాహన విద్యార్థులకు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,పాఠశాల ఇంచార్జ్ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు రమేష్,శ్రీనివాస్ చారి, వెంకటస్వామి, ప్రవీణ్ దేవయ్య,వందన,ప్రణయ్,రోజా,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే రైతు సంక్షేమం

## పటన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్

### భారీ ర్యాలీలో పాల్గొన్నరైతులు,కార్యకర్తలు జిన్నారంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

జిన్నారం మేజర్ న్యూస్:కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేసిందని పటన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం జిన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయోత్సవ సంబరాల్లో కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే పాటుపడుతుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంపై సంతోషం వ్యక్తం చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు





రాజకీయ లబ్ధి కోసమే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తోనే సకలజనుల సంక్షేమం సాధ్యమన్నారు. ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేసిందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్డే కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వి.చంద్రారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ పి. లక్ష్మారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి, వీరారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మాజీ కో ఆప్షన్ నెంబర్ మునీర్, యువజన నాయకులు, బషీర్,తాయిర్, ఇమ్రాన్, సోహెల్, చక్రపాణి, నరసింగరావు, రాజు గౌడ్, పార్టీ కార్యకర్తలు, కె ఎస్ జి యువసేన సభ్యులు, తదితరులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొల్లారంలో చలామణి అవుతున్న దొంగ నోట్లు

## భయాందోళనలో వినియోగదారులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలో దొంగ నోట్ల చలామణి వ్యవహారం కలకలం రేపుతోంది. బుధవారం స్థానిక భారత్ పెట్రోల్ బంక్ లో వినియోగదారుడు పెట్రోల్ పోయించుకొని తన వద్ద ఉన్న 200 రూపాయల నోటును బంక్ నిర్వాహకుడికి ఇవ్వగా దొంగ నోటని బంక్ ఆపరేటర్ నిర్ధారించాడు. దీంతో వినియోగదారుడు నిర్గాంత పోయాడు. మార్కెట్లో విరివిగా దొంగ నోట్లు చలామణిలో ఉన్నాయని గుర్తించారు. వ్యాపారస్తులు ప్రజలు దొంగ నోట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ వ్యవహారంపై అధికారులు పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి దొంగ నోట్లు అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

# 70 వసంతాలు పూర్తిచేసుకున్న

## స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పట్టణ శాఖ



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియ ఏడిబీ సదాశివపేట పట్టణ శాఖ (6620) ఈరోజు 25-06-2025 బుధవారం నాటికీ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా... బ్రాంచ్ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా పాలు గ్రామాల రైతులు...అలాగే సదాశివపేట పట్టణ ఎస్బిఐ శాఖ కస్టమర్లు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్యాంకు స్టాఫ్, బ్యాంకు మేనేజర్ పెద్దగోళ్ళ నవీన్ కుమార్, ఎస్బిఐ హెచ్ఆర్ మేనేజర్ దుర్గ ప్రసాద్, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## : ఎస్సై శ్రీనివాస్ గౌడ్



పాపన్నపేట మేజర్ న్యూస్ : మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఆయన బుధవారం పాపన్నపేట ఉన్నత పాఠశాల లో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల పట్ల జాగ్రత్తగా ఉండాలని , విద్యార్థి దశలోనే చైతన్య వంతులై ఉండాలని సూచించారు. సెల్ ఫోన్ వినియోగాన్ని అవసరం మేరకే ఉపయోగించాలని సైబర్ మోసాలను గుర్తించి అందరూ జాగ్రత్త పడాలని అన్నారు. అనంతరం పాఠశాల లో డ్రగ్స్ పై విద్యార్థులకు నిర్వహించిన చిత్ర లేఖనం లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ,ఉపాధ్యాయులు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి మాఫియా.. యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు



కొండాపూర్ మేజర్ న్యూస్ : మట్టి మాఫియా అడ్డూ అదుపూ లేకుండా కార్యకలాపాలు సాగిస్తోంది. మట్టి అక్రమ తవ్వకాలతో రూ.లక్షల్లో దండుకుంటున్నారు. కొండాపూర్ మండల కేంద్ర పరిదిలో చెరువులో నుండి నల్లమట్టి పెద్ద పెద్ద ట్రిక్వార్ల ద్వారా జె సి బి ల సహాయంతో అక్రమంగా మట్టి దోపిడికి గురవుతుంది. ప్రజాస్వామ్యాన్ని,ప్రజల ఆస్తి కాపాడవలసినా పోలీసుల, ఎమ్మార్వో ఆఫీసులో మీదుగా నల్ల మట్టిని భూ బకాసురులు మట్టిని విక్రయిస్తున్న అధికారుల చర్యలు శూన్యం..

ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటంతో మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకపోయినా రూ.లక్షల విలువైన మట్టిని తరలిస్తున్నారు. మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు మట్టి వ్యాపారులు అధికారులను, రాజకీయ నాయకులను ప్రసన్నం చేసుకుని తమకు ఎదురే లేదన్న ధోరణిలో తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మట్టి అక్రమ తవ్వకాల పై పత్రికల్లో కథనాలు వెలువడుతున్నా ఏ స్థాయిలోనూ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని కొందరు వ్యాపారులు తమను ఎవరూ నియంత్రించలేరన్న ధీమాను ప్రదర్శిస్తున్నారు. మట్టి వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతుండటంతో ఆ వ్యాపారం వైపు ఇటీవల చాలా మంది మక్కువ చూపుతున్నారు.

**నియంత్రణ లేని వాహనాల అతివేగం..**

మట్టి అక్రమ రవాణా చేసే వాహనాల వేగానికి ఇతర వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఎక్కువ ట్రిప్పులు పోయాలని అత్యుత్సాహంతో అత్యంత వేగంగా వాహనాలను నడుపుతున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరుగుతాయనే ఆరోపణలు, ఆందోళన వ్యక్తం అవుతున్నాయి.

వారిపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వారిని పట్టించుకోకపోవడం




వెనుక పలు అనుమనాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొత్తంగా ఇటు అధికారులు, అటు రాజకీయ నాయకుల అండదండల నేపథ్యంలో అక్రమ మట్టి వ్యాపారం భారీ స్థాయిలో కొనసాగుతోందిని ఆరోపణలు లేకపోలేదు.

**ఎమ్మార్వో వివరణ..**

తమ దృష్టికి వచ్చిన వెంటనే తమ అధికారులను పంపించడం జరిగిందన్నారు.

**ఇరిగేషన్..** ఇరిగేషన్ అధికారులను వివరణ కోరగా ఎలాంటి అనుమతులు అనుమతులు లేవంటూ తెలిపారు.

# వర్షం మాటున విష వాయువులు విడుదల




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక వాడలో వర్షం మాటున రాణి డైకాస్టింగ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమ పెద్ద ఎత్తున విష వాయువులను ఫ్యాక్టరీ పొగ గొట్టాల ద్వారా వాతావరణం లోకి వాయు కాలుష్యం విడుదల చేశారు. పరిశ్రమ తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున విడుదలైన విష వాయువులు సామాన్య ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని స్థానిక ప్రజల ముక్కుపూటలు అదిరేలా విషవాయులు వదులుతున్నారని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమ యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో విషవాయువుల విడుదల చేయడంపై అధికారులు తక్షణమే బాధ్యులైన పరిశ్రమ పై తగు విధంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు

## మున్సిపల్ అధికారుల సర్వే తతంగం

## సంగారెడ్డి బైపాస్ రోడ్డులో టౌన్ ప్లానింగ్ శాఖ దూకుడు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై సంగారెడ్డి మున్సిపాలిటీ శాస్త్రీయంగా ముట్టడించటం ప్రారంభించింది. పట్టణంలోని బైపాస్ రోడ్డు, ఎం.పి.డిఒ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూముల్లో కొంతమంది నిర్మిస్తున్న అక్రమ గృహ నిర్మాణాలపై మున్సిపల్ యంత్రాంగం తీవ్రంగా స్పందించింది. మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ విశాల్ నేతృత్వంలో టిపిబిఒలు, చైన్ మెన్‌లు పాల్గొని ప్రతి నిర్మాణానికి సంబంధించిన స్థల పరిమాణాలు, ఆక్రమిత విస్తీర్ణాన్ని కొలిచారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ స్థలాలపై ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిపిన వారిపై చర్యలు తప్పవు. పట్టణ అభివృద్ధి కోసం రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా జరిగే నిర్మాణాలను సహించం. ప్రజలు చట్టబద్ధంగా నిర్మాణ అనుమతులు పొందాలి," అని హెచ్చరించారు.

ఇప్పటికే ప్రభుత్వం పలు మార్లు హెచ్చరికలు జారీ చేసినా, కొన్ని నిర్మాణాలు పట్టించుకోకుండా కొనసాగుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీ ఈ చర్యలు చేపట్టినట్టు సమాచారం. సర్వే అనంతరం నివేదికను సిద్ధం చేసి తదుపరి చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నట్టు అధికారులు తెలిపారు.

# అబద్దాలకు మారుపేరు మాజీ మంత్రి హరీష్ రావు

**- బిఆర్ఎస్ ప్రభుత్వంలో పంచాయతీలు నిర్వీర్యం**

**- తొమ్మిది రోజుల్లో 21 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత కాంగ్రెస్‌ది**

**- అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ పార్టీని రద్దు చేయాలి**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి,**



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : అబద్దాలకు మారుపేరు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డిలు అన్నారు. బుధవారం నర్సాపూర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీలు నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. అప్పట్లో ఆర్థిక శాఖ మంత్రిగా హరీష్ రావు ఉన్నప్పటికీ గ్రామపంచాయతీలకు పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలకు 25 లక్షలు ఇస్తామని చెప్పి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రాలలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని అన్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ఫోన్ ట్యాపింగ్ చేసి కల్వకుంట్ల కుటుంబం కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారన్నారు అవినీతికి పాల్పడిన టిఆర్ఎస్ పార్టీని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలకు కెసిఆర్ నిధుల నుంచి ట్రాక్టర్లను అందజేశారని అనడంలో ఎటువంటి అర్థం లేదన్నారు. గ్రామపంచాయతీ నిధుల నుంచి ట్రాక్టర్లను కొనుగోలు చేశారని అప్పట్లో పారిశుద్ధ కార్మికులకు 6 , 7 నెలలకు ఒకసారి వేతనం చెల్లించేవారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకొని ప్రజలకు మంచి పాలన అందిస్తుందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేర్చుడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇకపై కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే సునీత రెడ్డికి ఫోటో కాల్ తప్ప ప్రజల సమస్యలపై ఎటువంటి శ్రద్ధ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, లలితా నర్సింగ్ నాయక్ ,నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నరసాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, హత్నూర మండల అధ్యక్షులు కృష్ణ. నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, నాయకులు హబిబ్ ఖాన్, మణిదీప్, ప్రసాద్ ,శ్రీకాంత్, సుధీర్ కుమార్ గౌడ్, మహేష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టే వారు తక్షణమే నిర్మాణాలు ఆపి, వివరాలతో మున్సిపల్ కార్యాలయంలో హాజరయ్యేందుకు సూచన చేశారు. లేకపోతే నియమావళి ప్రకారం నిర్మాణాల తొలగింపు సహా శాస్త్రీయ చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ఈ చర్యలతో ఇతర భూకబ్జాదారుల్లో భయం నెలకొంది. ప్రభుత్వ స్థలాల పరిరక్షణలో మున్సిపాలిటీ చిత్తశుద్ధిని ఈ సర్వే మరొకసారి నిరూపించింది.

# మెదక్ ఎంపీకి బెదిరింపు ఫోన్ కేసు

## –బాధ్యులను తక్షణమే అరెస్ట్ చేయాలి: బీజేపీ డిమాండ్

సంగారెడ్డి మేజర్ న్యూస్ : మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ను ఇటీవల మావోయిస్టుల పేరుతో వచ్చిన బెదిరింపు ఫోన్ ఘటనపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే స్పందించాల్సిందిగా, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలంటూ సంగారెడ్డి జిల్లా ఎస్పీ కి బీజేపీ ప్రతినిధులు మంగళవారం మెమోరాండం అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దేశపాండే జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖరరెడ్డి , ఆంజనేయులు , రాములు , మాణిక్ రావు , ప్రవీణ్ , శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీకి బెదిరింపులు వచ్చేలా పరిస్థితి ఏర్పడటమే ప్రభుత్వ పాలన వైఫల్యానికి నిదర్శనమని వారు విమర్శించారు.



# "రాజ్యాంగ హనన దినం" సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సంఘీభావ కార్యక్రమం



సంగారెడ్డి, మేజర్ న్యూస్: 1975లో విధించిన ఎమర్జెన్సీకి నేటితో 50 ఏళ్ళు పూర్తైన నేపథ్యంలో, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు "రాజ్యాంగ హనన దినం" (కన్స్టిట్యూషన్ బెట్రాయల్ డే) పేరిట సంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమిందర్ రెడ్డి గారు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం హాజరయ్యారు. వారు 1975–77 మధ్యలో చోటుచేసుకున్న ఎమర్జెన్సీ దమనకాండను తీవ్రంగా విమర్శిస్తూ, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ పార్టీ చర్యలను ప్రజల మరిచిపోకూడదని అన్నారు.

ఈ సందర్భంగా ఎమర్జెన్సీ సమయంలో జైలుకు వెళ్లిన ప్రజాస్వామ్య పోరాట యోధులను సన్మానించడం జరిగింది. వారి త్యాగాలను గుర్తు చేస్తూ, నాటి సంఘటనలు నేటి తరానికి పాఠాలుగా నిలవాలని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్, విజయ్ పాల్ రెడ్డి, రాజేశ్వర రావు దేశ్‌పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాణిక్యరావు, రాజశేఖర్ రెడ్డి, కసినివాసు, దోమల విజయ్ కుమార్, మందుల నాగరాజు, ద్వారకా రవి, తులసి ప్రకాశ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మీనాగౌడ్, ద్వారక శివ, పాపయ్య, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మీలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణలో బీజేపీ స్థిరనిశ్చయాన్ని మ–రోసారి ప్రజల్లోకి చాటిచెప్పారు.

# ఎమర్జెన్సీ వ్యతిరేక యోధుల ధైర్యగాథ

## -1975 జూన్ 25: ఒక చీకటి అధ్యాయం ప్రారంభమైన రోజు



**సంగారెడ్డి ప్రతినిధి. (సూర్య ప్రత్యేక కథనం)**

1975 జూన్ 25... భారత ప్రజాస్వామ్య చరిత్రలో చిరస్మరణీయంగా మిగిలిపోయిన రోజు. అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో తన పదవి కాపాడుకునేందుకు దేశమంతటా అత్యవసర పరిస్థితిని (ఎమర్జెన్సీ) విధించారు. రాత్రికి రాత్రే స్వేచ్ఛాభావాన్ని మాయం చేశారు. ప్రజల అభిప్రాయాలకు, మీడియా స్వేచ్ఛకు తాళం వేయబడింది. అణచివేత, అరెస్టులు, నిషేధాజ్ఞలు భారతదేశాన్ని అంధకారంలోకి నెట్టాయి. అయితే ఆ చీకటి రోజుల్లోనూ దీపంలా వెలిగిన వారు ఉన్నారు. వారే ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధులు. తెల్లవారిన వేళ ప్రజాస్వామ్య తేజం కోసం పోరాటం చేసిన వారు. తెలంగాణ, సంగారెడ్డి జిల్లాలోనూ అలాంటి ధైర్యవంతుల తీరని కథలు ఉన్నాయి.

**కల్వకుంట నాగరాజు – సంగారెడ్డి**

స్వతంత్ర భావాలతో నిండి ఉన్న నాగరాజుగారు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం గళం విప్పారు. ఎమర్జెన్సీ ప్రకటించగానే ఆయన నిస్సందేహంగా ప్రజాస్వామ్యం రక్షణ కోసం రోడ్డెక్కారు. ప్రభుత్వ వ్యతిరేక ప్రసంగాలు, పత్రికల పంపిణీ, గుట్టుగా సమావేశాల ద్వారా ఉద్యమాన్ని ముందుకు నడిపారు. అరెస్టు అయ్యి జైలు పాలయ్యారు. కానీ ఆయన మనోబలాన్ని ఎవ్వరూ తగ్గించలేకపోయారు.

**పి.సి.కె. పద్మారావు – ఈశ్వరపురం**

ఇతరులు వెనక్కి తగ్గినపుడు ముందుకు వచ్చిన నాయకుడు పద్మారావుగారు. విద్యార్థుల్ని, యువతను చైతన్యపరిచి ఉద్యమంలో భాగస్వాములను చేశారు. గుట్టుగా ముద్రించిన కరపత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన కలిగించే ప్రయత్నాలు చేశారు. ఇది ప్రభుత్వానికి అసహ్యం కలిగించి ఆయనను జైలుకు పంపించింది.

**పన్యాల ప్రభాకర్ – సంగారెడ్డి**

ఉద్యమ జీవిగా పేరుగాంచిన ప్రభాకర్ , ప్రజాస్వామ్య రక్షణలో తన పాత్రను వినూత్నంగా పోషించారు. సంఘ సంస్కరణల పట్ల ఆయనకు ఉన్న పట్టుదల ప్రజల్లో చైతన్యం నింపింది. అరెస్టు అయ్యాక కూడా జైలులోనూ ఉద్యమాత్మక రచనలు చేస్తూ తన దీక్షను కొనసాగించారు.

**బందారం సురేశ్వర – ఈశ్వరపురం**

ఈశ్వరపురం గ్రామానికి చెందిన బందారం సురేశ్వర గారు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎమర్జెన్సీ ప్రభావం ఏమిటో వివరించి ప్రజలెదురుగా నిలిచారు. గుట్టుగా సమావేశాలు, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు, యువతను ఉద్యమంలోకి తీసుకురావడం ద్వారా ఆయన పోరాటం అఖండంగా సాగింది. అరెస్టయ్యాక కూడా ఆయన ధైర్యం తగ్గలేదు.

**ప్రజాస్వామ్యం వెలుగులో నిలిచిన నీడలు**

వారు జైలు పాలవ్వడం కేవలం శారీరక బంధనే అయినా... వారి ఆత్మల్ని ఎవరూ కట్టలేకపోయారు. వారి ధైర్యం వల్లే భారత్ పునరుత్థానం చూసింది. ప్రజాస్వామ్యం గౌరవించబడింది. ఇవాళ 50 ఏళ్లు అయినా, వారి పోరాటాన్ని దేశం మరచిపోదు.

### "రాత్రి ఎంత నలుపైనా... వెలుగు తప్పక వస్తుంది"

ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తమ జీవితాల్ని ధర్మయుద్ధంగా మలచిన సంగారెడ్డి వీరుల కథ, దేశ ప్రజాస్వామ్య చరిత్రలో అమరగాథగా నిలుస్తుంది. వారి త్యాగమే ఈ రోజు మన స్వేచ్ఛకు పునాది.

# డ్రగ్స్ నిర్మూలణ మనందరి బాధ్యత - ఎస్సై దామోదర్








సంగారెడ్డి, మేజర్ న్యూస్: డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యత అని డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ పైన పైలెట్ ప్రాజెక్టుగా ఈనెల 20– 26 వ తారీకు వరకు డ్రగ్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తూ పరిపరి విధముల కార్యక్రమాలను చేపడుతున్నామని సమాజాన్ని ఆడపిల్లల్ని మనమే సంరక్షించాలని మర్కూక్ ఎస్సై దామోదర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్కూక్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం అధ్యక్షతన మండలంలోని విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మరుకు ఎస్సై దామోదర్ మండల విద్యాధికారి వెంకట్ రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై దామోదర్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించాలని ప్రత్యేకంగా యువత డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల వాడకం వల్ల తమ జీవితాన్ని కోల్పోతున్నారని అవగాహన లేక చాలామంది విద్యార్థులు బలి అవుతున్నారని తల్లిదండ్రులు చెప్పినా వినలేని పరిస్థితిలో యువత ఉన్నారని వారందరికి అవగాహన కల్పించి మార్పు తెచ్చే విధంగా మనమంతా ఐక్యంగా పోరాడాలని సిద్దిపేట జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ అనురాధ గారి ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట విద్యార్థిని సింధూజ ద్వితీయ బహుమతి పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కూక్ దీపక్ జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి పొందిన మర్కూక్ విద్యార్థిని సమ్మిత ద్వితీయ బహుమతి పొందిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అంగడికిష్టాపూర్ విద్యార్థిని చందన అమూల్యలకు లయన్ శ్రీనివాసరావు రమణ రావు ల సౌజన్యంతోబహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాములపర్తి గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లతీ సైదా పి ఆర్ టి యు మండల అధ్యక్షులు శ్రీనివాసరావు ఉపాధ్యాయులు లయన్ రమణారావు రామక్రిష్ణ రెడ్డి బాలకిషన్ వెంకట్ సిద్దయ్య గణేష్ సీఆర్పీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ మద్దూరు మండల కమిటీ ఎన్నిక



సంగారెడ్డి, మేజర్ న్యూస్:భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మద్దూరు మండలం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల 8వ మహాసభలో 17 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. సిపిఐ మద్దూరు మండల కార్యదర్శిగా జంగిలి యాదగిరి సహాయ కార్యదర్శిగా బోడ కరుణాకర్ ,కార్యవర్గ సభ్యులుగా అందె పర్షరాములు, ముస్త్యాల సిద్దులు, తుప్పతి రాజు, బింగి పోషయ్య, ఇర్రి బాల్ రెడ్డి, బియ్య రాజు, పెంబర్తి సుధాకర్, బొమ్మ రాజయ్య, ఇరుమల్ల కుమార్, వంగపల్లి వెంకటయ్య, శనిగరం సిద్దులు, ఎర్రం మల్లేశం, పర్షరాంరెడ్డి, కనకయ్య, మల్లేశం, రాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మద్దూరు మండల వ్యాప్తంగా సిపిఐ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# లేబర్ కోడ్‌లు ఉపసంహరించాలి

**జూలై 9 దేశవ్యాప్త సమ్మెకు నోటీసులు**



నాగారం మున్సిపాలిటీ మేనేజర్ సురేష్ రెడ్డికి అంద జేస్తున్న నోటీస్



దమ్మయి గూడ మున్సిపల్ మేనేజర్ వెంకటేష్‌కి సమ్మె నోటీస్ అందజేస్తున్న కార్మిక నాయకులు

కీసర,మేజర్ న్యూస్ (జూన్ 25):
కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు జూలై 9న చేపట్టనున్న దేశవ్యాప్తంగా సమ్మెకు సంబంధించి సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నాయకులు బుధవారం మున్సిపల్ అధికారులకు నోటీసులు అందజేశారు. దమ్మాయిగూడ మున్సిపల్ మేనేజర్ వెంకటేష్, నాగారం మున్సిపాలిటీ మేనేజర్ సురేష్ రెడ్డికి నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నేత బంగారు నర్సింగ రావు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు యాదన్న, మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్‌లు అమలు ద్వారా ఉద్యోగ భద్రత, కనీస వేతనం, ఎస్ఐ, పీఎఫ్ లాంటి హక్కులు సరిగ్గా అమలుకాకపోతాయని తెలిపారు. అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఎనిమిది గంటల పని సమయం కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని డిమాండ్ చేశారు. జూలై 9 సమ్మెలో కార్మికులు, కర్షకులు, శ్రామికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి..

**డిటిడిఓ కమలాకర్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న డిటిడిఓ



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 25):**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని డిటిడిఓ కమలాకర్ రెడ్డి పేర్కొన్నారు. నాశ ముక్త భారత్ అభియాన్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వీక్ 2025 కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో అండర్ 14, 17 వాలీబాల్, కబడ్డీ క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిటీడీవో మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చక్కగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ధూమపానం, గుట్కా, తంబాకు లాంటి వాటిని ద్వారా జీవితాన్ని నాశనం చేసుకోవడం కాకుండా కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేసిన వాళ్లం అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజు, స్పోర్ట్స్ ఇన్చార్జ్ రాజేందర్ రాథోడ్, ఉపాధ్యాయులు గోపాల్, రాములు, సతీష్, రమేష్, నరసింహులు, శ్రీకాంత్, వంశీ, వెంకటయ్య, కృష్ణయ్య పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం..

**▸▸ పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి ▸▸ బండవెల్కిచర్ల గిరిజన సంక్షేమ శాఖ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు**



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 25): మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు అందరూ కృషి చేయాలని పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జాతీయ మాదకద్రవ్య నివారణ దినోత్సవం సందర్భంగా కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన సంక్షేమ శాఖ ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులకు బుధవారం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్, దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్, కళాశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తులనే డ్రైవర్‌లుగా నియమించాలి

**– ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్**

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 25):
పాఠశాల యజమాన్యం డ్రైవివంగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తులనే డ్రైవర్‌లుగా నియమంచాలని పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ అన్నారు .బుధవారం పెద్దేముల్ మండల బుద్దారం గ్రామం వద్ద పాఠశాల వహణాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌లేని వహణాలపు తనికిలే చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పాఠశాల బస్సులకు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు బస్సుకు సంబందించిన కాగిదాలు పూర్తిగ ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల బస్సులను తనికి చేయడం జరుగుతుందన్నారు. రవాణాకు ఉపయోగించే వహనాలు తస్సని సరిగ పిట్నెస్ కలిగి ఉండాల న్నారు. కాలం చెల్లిని, లేదా పిట్నెస్ లేని వహణాలను విద్యార్థుల రవాహణా లకు ఉపయోగించరాదన్నారు. వాటిని ఉపయోగం చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సీజ్ చేయడం జరుగుతుందన్నారు.




స్కూల్ బస్సులను తనికి చేస్తున్న ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్**



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 25):** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ కొత్తపేట డీస్ట్రిక్ 320- డి ఆధ్వర్యంలో కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్, అప్తాల్మిక్ అధికారి జవహర్ లాల్, క్లబ్ ప్రెసిడెంట్ క్రిష్ణ మోహన్ రెడ్డి, కె.విజయ వెంక టారంగా మాట్లాడుతూ... జులై నెల నుంచి ఉచిత శిబిరాన్ని భారీఎత్తున నిర్వహిస్తామన్నారు. ఈ వైద్య శిబిరంలో 64 మందికి కంటి పరీక్షలు చేశామని అందులో 47 మంది శుక్లాల వ్యాధితో బాధపడుతున్నటు గుర్తించి వారిలో 30 మందికి ఆపరేషన్ అవసరం అని గుర్తించి వారిని పుష్పగిరి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ 320-డి ప్రెసిడెంట్ క్రిష్ణ మోహన్ రెడ్డి ,హెల్త్ క్యాంప్ చైర్మన్ విజయ వెంకటారంగా, డా. మాధురి, డీస్ట్రిక్ ఫార్మసీ ఆఫీసర్ విజయకుమార్, ల్యాబ్ టెక్నిషన్ నవీన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందుల్లో పశు సంచార సిబ్బంది



**మేడ్చల్ జిల్లా ప్రతినిది,మేజర్ న్యూస్ (జూన్ 25):**
రాష్ట్రవ్యాప్తంగా 1962 పశు సంచార వైద్య వాహన సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కూడా ఇదే పరిస్థితిలో ఉన్నారని ఆవేదన బుధవారం మీడియా తో వ్యక్తం చేశారు. జీతం లేకపోయినా పశువులకు వైద్య సేవల విషయంలో ఏ మాత్రం వెనుకడుగు వేయలేదని, గ్రామీణ ప్రాంతాల్లో అరణ్యప్రాంతాల్లోనూ సేవలందిస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పందన లేకపోవడం నిరాశ కలిగించిందని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వ మద్దతు లభించి జీతాలు విడుదల చేయాలంటూ వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వమే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరున్నారు.

# జూలై 30 వరకు ఎస్సీ ఎస్టీ కేసులు, భూముల సమస్యలు పరిష్కరించాలి

## : బక్కి వెంకటయ్య, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

◆ ఎస్సీ ఎస్టీ కమిషన్ కుల సంఘాల నాయకులు, అధికారులతోసమీక్ష.
◆ జిల్లాలో ప్రతి నెల అన్ని మండలాలలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలి.
◆ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా చూడాలి.
◆ అంబేద్కర్ ఓవర్సీస్ స్కీం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలి.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....జులై 30వ తేదీ వరకు ఎస్సీ ఎస్టీ కేసులో భూముల సమస్యలు పరిష్కరించాలని లక్ష్యంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ నిర్వహించినట్లు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధ్యక్షతన జిల్లాలోని ఎస్సీ ఎస్టీ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులతో జరిగిన సమీక్ష సమావేశానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారుల నిర్దేశించి



మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పెండింగ్ కేసులు జూలై 30వ తేదీలోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి నెల అన్ని మండలాలలో పౌర హక్కుల దినోత్సవం కచ్చితంగా నిర్వహించాలన్నారు .

ఈ కార్యక్రమానికి తహసీల్దారులు ,ఎస్సైలు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు .అలా హాజరుకాని అధికారులకు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఎస్ నుండి వచ్చే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసమే వినియోగించాలన్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ ఓవర్సీస్ పథకంపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించి ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఈ పథకాన్ని వినియోగించుకొని లబ్ధి పొందేల చూడాలని అధికారులకు ఆదేశించారు.




సంక్షేమ హాస్టల్ లో నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా సూచించారు.ఇందిరమ్మ ఇండ్లుఎస్సీ ఎస్టీ లకు 41% శాతం కేటాయించినందుకు జిల్లా యంత్రాంగాన్నీ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఎస్సీ ఎస్టీ భూ సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుకూలంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుసం రమేష్, రాంబాబు నాయక్, శంకర్, నీలాదేవి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలను సందర్శించిన

## వైద్య కళాశాల పర్యవేక్షణ కమిటీ

◆ ఆసుపత్రిలో మౌలిక వసతుల పరిశీలన. ◆ మెడికల్ కళాశాల, బోధన్ ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పన కోసం పర్యవేక్షణ కమిటీల ఏర్పాటు. ◆ విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కమిటీ సభ్యులు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, బోధన్.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ఆసుపత్రులలో మౌలిక వసతులు మెరుగు కోసం నాణ్యమైన వైద్య విద్యను విద్యార్థులకు అందించేందుకు అవసరమైన అధునాతన సౌకర్యాలను కల్పించడం కోసం ప్రభుత్వం రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలో వైద్య కళాశాల పర్యవేక్షణ కమిటీలను నియమించింది సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల పర్యవేక్షణ కమిటీ లో డ్రగ్ కంట్రోల్ అడ్మిన్ డీజీ %డ% ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ షా నవాజ్ ఖాసిం, డైరెక్టర్ జనరల్ డి సి ఏ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ,డిఎంఈ నుండి విమల థామస్, అసిస్టెంట్ డీఎంఈ డాక్టర్ వాణి ,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సుధా మాధురి, సభ్యులుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల పర్యవేక్షణ కమిటీ (ఎంసీఎంసీ) సభ్యులు బుధవారం సంగారెడ్డి మెడికల్ కళాశాలను, బోధన ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వార్డులను బ్లడ్ బ్యాంకు ను, ఐసీయును విద్యార్థుల తరగతి గదులను, ల్యాబ్





లను , హాస్టల్ గదులను పరిశీలించారు. జాతీయ వైద్య ఆరోగ్య మిషన్ నిబంధనల మేరకు ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఇంకా కావలసిన సౌకర్యాలు కు ప్రతిపాదనలు రూపొందించారు. ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించి విద్యార్థులకు అవసరమైన అధునాతన సౌకర్యాల కల్పన కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కళాశాల ప్రిన్సిపల్, ఆస్పత్రి సూపరిండెంట్లను ఈ సందర్భంగా ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవనాలను వెంటనే నిర్మాణం పూర్తయ్యేలా చేసి వినియోగంలోకి తేవాలని అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలన్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు, విద్యార్థులకు రవాణా కోసం బస్సుల ఏర్పాటు, ఆసుపత్రిలో మెడికల్ కళాశాలలో భద్రత చర్యలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్, ఆర్ & బి డి ఈ రవీందర్ రెడ్డి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

**- పటాన్చెరువు డిఎస్పి ప్రభాకర్**
**- మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై పోస్టర్ విడుదల**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని సూర్యదేవర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సులో పటన్ చెరు డిఎస్పి ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మాదకద్రవ్యాల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు యువత మత్తుకు బానిస కావద్దన్నారు. మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీసులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎం. రవీందర్ రెడ్డి, ఎస్ఐలు దశరథ్, కృష్ణారెడ్డి, శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, వాగ్దేవి స్కూల్ కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి, బిజెపి టౌన్ అధ్యక్షులు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, పారిశ్రామికవేత్తలు, వివిధ వర్గాల ప్రతినిధులు, మా అంబే సేవా సమితి వైస్ చైర్మన్ దీనానాథ్, మా అంబే సేవా సమితి మహిళలు, మున్సిపల్ ప్రజలు, పోలీస్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగ బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు

## శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు

జిన్నారం మేజర్ న్యూస్:కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు , శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు జగద్గిరిగుట్ట పాపిరెడ్డి నగర్ లోని తన కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు , కార్మిక నాయకులు , కార్మికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హజరయ్యారు. రవి జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు బొకేలతో శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేసి జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్లు తూము శ్రావణ్ కుమార్ , పగడాల బాబు రావు , జిల్లా గోపాల్, మల్లేష్,పాండు గౌడ్, తుకారాం,ఇనుగంటి రాజు, శ్రీనివాస్, అరుణ్,ఎజాజ్, నరేష్ , మీడియా మిత్రులతో పాటు అనిల్ , సుదర్శన్ , జగన్ , మనోజ్ శ్రీనివాస్ చారి, అభిమానులు, పలువురు రాజకీయ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు రవి కి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ... కార్మికల హక్కుల కోసం , సమస్యల పరిష్కారం కోసం అలుపెరగకుండా కృషి చేస్తానన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తను అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పీఎఫ్ , ఈఎస్ఐ పని ప్రదేశాల్లో కార్మికులు రావలసిన మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తూనే ఉంటానని చెప్పారు. ఏ ఒక కార్మికునికి అన్యాయం జరిగిన తమ దృష్టికి తీసుకొస్తే... వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల పరిరక్షణ ధ్యేయంగా గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్మికుల కుటుంబాల వెన్నంటే తము ఉంటామని స్పష్టం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా వివిధ ప్రాంతాలలోని అనాద , వృద్ధాశ్రమాలలో అన్నదానం , నిత్యావసర సరుకులు , పండ్లు పంపిణీ చేసిన నాయకులకు, కార్మికులకు నేతలకు , అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.